
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# అబ్దుల్అజీజ్‌తో నారాయణ భేటీ



**నెల్లూరు జూన్ 30, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్అజీజ్‌తో మాజీ మున్సిపల్‌శాఖామంత్రి పొంగూరు నారాయణ శుక్రవారం నగరంలోని హరనాథపురంలో ఉన్న అబ్దుల్అజీజ్ నివాసంలో అజీజ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్అజీజ్ నారాయణను శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని ఘనంగా సత్కరించారు. జిల్లా రాజకీయాలతోపాటు, యువగళం పాదయాత్రపై వారు చర్చించారు. వారితోపాటు అబ్దుల్ సోదరుడు షేక్ అబ్దుల్ జలీల్ ఉన్నారు.

# టీడీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పొంగూరు నారాయణ



**నెల్లూరు జూన్ 30, ప్రభాతవార్త-వైద్యం** నగర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గా మాజీమున్సిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణని నియమిస్తూ శుక్రవారం ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో నెల్లూరు నగర, రూరల్ నియోజకవర్గాల అభివృద్ధికి ఏనలేని కృషి చేసి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నారాయణ సంపాందించుకున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో అతి తక్కువ ఓట్ల తేడాతో ఓటిమి పాలయ్యారు. రాబోయే ఎన్నికల్లో నారాయణ విజయం ఖాయమని రాజకీయ విశ్లేషకులు, పరిశీలకులు అంటున్నారు.

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు జూన్ 30, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిసింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ కార్పొరేటర్ అయిన దొడ్డపనేని రాజానాయుడుని రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు శుక్రవారం విడుదల చేసిన ఒ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇంటి నిర్మాణ సమయంలో వ్యక్తిపై దాడి



**ఇందుకూరుపేట, జూన్ 30, ప్రభాతవార్త** మండలంలోని మైపాడు గ్రామంలో నాగరాజుపల్లి శ్రీనివాసులు అనే వ్యక్తి తన సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతుండగా అదే గ్రామానికి చెందిన నాగరాజుపల్లి వెంకట కృష్ణయ్య, నాగరాజుపల్లి కృష్ణ అను వ్యక్తులు తరచూ అడ్డుపడుతూ తమను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ, బయట వ్యక్తులను తమ స్థలంలకి అక్రమంగా ప్రవేశింపచేసి తమ ఇంటి నిర్మాణ పనులకు అడ్డుగా నిలుస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు తమ స్థలంలోకి ప్రవేశించి రూ.70వేలు విలువ కలిగిన సామాగ్రిని అపహరించారని ఆవేదన వ్యక్తపరిచారు. తాను తమ స్థలంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటున్న సమయంలో నాగరాజుపల్లి కృష్ణ అనే తమ కుమారుడు నాగరాజుపల్లి విష్ణువర్ధన్‌పై దాడి చేసి సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. తనకు తన సొంత స్థలంపై పూర్తి హక్కులు ఉన్నాయని, కోర్టు ద్వారా ఇంజక్షన్ ఉత్తర్వులు కలిగి ఉన్నారన్నారు. సమగ్ర విచారణ జరిపి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తన స్థలంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఐటీయు అధ్యక్షులు టీవీవీ ప్రసాద్, సీపీఎం మండల అధ్యక్షులు మైపాటి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు వెన్ను వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకున్న ప్రభుత్వం వైకాపా



**ఇందుకూరుపేట, జూన్ 30, ప్రభాతవార్త** తమ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా చెప్పిన వాగ్ధానాలను తూచా తప్పకుండా అమలు చేసినట్లు కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇందుకూరు పేట బిట్టు-1లో గడపగడపకు మన ప్రభుత్వం ప్రచారంలో పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి సంక్షేమానికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. వికలాంగులకు ఎలక్ట్రిక్ బ్యాటరీ సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు వాస్తవాలు గమనించకుండా ఇష్టం ఇచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని అన్నారు. పచ్చమీడియాలలో అసత్యాలు వెల్లడి చేయడం విచారకరమన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇంటికి పోవడం ఖాయమని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. వైకాపా నేత గునుపాటి సురేష్‌రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధకశాఖ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, స్థానిక సర్పంచ్ ఆయా శాఖల అధికారులు, వైకాపా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల బంగారు భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం



**నెల్లూరు జూన్ 30, ప్రభాతవార్త-వైద్యం** భావితరాల వారికి మనం బంగారు భవిష్యత్తును అందించాలంటే అది ఒక్క నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపల్ శాఖామంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొంగూరు నారాయణ ఉద్ఘాటించారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నారాయణ తొలిసారిగా నగర నియోజకవర్గ డివిజను నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగూరు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న శ్రీనివాసులురెడ్డికి ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రోజురోజుకి ఒక ప్రభంజనంలాగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ నెల్లూరు జిల్లాకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆ పాదయాత్ర నెల్లూరు నగరంలో సాయంత్రం 4గంటలకు చేరుకుంటుందన్నారు. ఈ తరుణంలో నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలతో అందరి కలిసి పాదయాత్రపై చర్చించడం జరిగిందన్నారు. ఎక్కడ బయలుదేరి ఎలా పాదయాత్ర కొనసాగాలని రూట్‌మ్యాప్‌పై చర్చించామని అది ఎలా కొనసాగాలని చివరిగా అబ్దుల్అజీజ్ ఆధ్వర్యంలో ఫైనలైజ్ చేశామన్నారు. 4గంటలకు నగరంలోని మద్రాసు బస్టాండులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పెన్నా బ్యారేజీ నుండి కోవూరు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందన్నారు. ఈ పాదయాత్రను ప్రతి ఒక్కరు తమ యాత్రేనన్న భావంతో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నగరంలో అద్భుతంగా జరిగిందని రాష్ట్రమంతా అనుకునేలా విజయవంతం చేయాలని ఆయన పేరుపేరునా కోరారు. నగరాభివృద్ధి గురించి ప్రత్యేకంగా తాను ఏమి వివరించాల్సిన అవసరం లేదన్నారు. గతంలో టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి పనులు 85శాతం పూర్తి చేశామని, అయితే నగరంలో జరిగిన అభివృద్ధి మనం చెప్పుకోవాల్సిన అవసరంలేదని, రాష్ట్రమే కాక పక్క రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలు కూడా గొప్పగా చెప్పుకుంటుదన్నారు. వైసీపీ వచ్చిన తరువాత నగరాభివృద్ధి ఎంతకుంటు పడిందో డిల్లీ, ముంబయి లాంటి రాష్ట్రాలలో కూడా తెలుగువారు చర్చించుకుంటున్నారన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినా నగర బాధ్యతలన్నీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డే చూసుకుంటారని, ఆయన కోరిన కోరికలను ఏదిఏమైనా నెరవేర్చుతామని నారాయణ హామీ ఇచ్చారు. నారాయణ అడ్రస్సు లేదని కొందరు అంటున్నారని, నన్ను వైసీపీ ప్రభుత్వం కోటంరెడ్డి చెప్పినట్లు అబద్ధపు కేసులతో కోర్టులు, కేసుల చుట్టుతిప్పారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖచ్చితంగా 2024లో ఈ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో టీడీపీ అధికారంలోకి రానుందని నారాయణ వక్కాణించారు. ఈ సమావేశంలో నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మామిడాల మధు, ముప్పాళ్ళ విజేత, కాకర్ల తిరుమలనాయుడు, కరిముల్లా, అమృల్లా, కప్పిర శ్రీనివాసులు, పిట్టి సత్యనాగేశ్వరరావు, హయాత్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

# అధికధరలకు బ్యారన్లు లీజుకు తీసుకోవద్దు

**మర్రిపాడు, జూన్30ప్రభాతవార్త:** అధిక ధరలకు పొగాకు బ్యారన్లు, భూమి కౌలు తీసుకోవద్దని డిసిపల్లి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలిపారు. 2022-23 పంటకాలంలో పొగాకు పంటకు మంచి ధర లభించిందని 2023-24 కాలంలో రైతులు అధిక ధరలకు మూమి కౌలు, బ్యార్లను లీజు తీసుకుంటున్నారని తమకు తెలిసిందని కానీ రైతులు తొందరపడి అధిక ధరలు వెచ్చించరాదనా న్నరు. 23పంట కాలానికి పొగాకు పంట తగ్గడం ప్రపంచ మార్కెట్‌లో భారతదేశ పొగాకు కు మంచి ధర లభించిందన్నారు. పొగాకు బోర్డు అనుమతి లేకుండా కొత్త బ్యారన్లు కడితే వారిపై పొగాకు బోర్డు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని నిర్వహణాధికారి తెలిపారు.





**ముత్తుకూరు, జూన్ 30, ప్రభాతవార్త** టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ పాదయాత్రకు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సర్వేపలి సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి నేతలు స్వాగతం పలికారు. యువగళం పాదయాత్ర శుక్రవారం రాత్రి ముత్తుకూరు మండలం కృష్ణపట్నం చేరుకుంది. కృష్ణపట్నంలో నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా నేతలు తరలిరాగా పాదయాత్ర గోపాలపురంకు చేరింది. రాత్రికి అక్కడ బసచేసి శనివారం ఉదయం ముత్తుకూరు మండలంలో పాదయాత్ర చేయనున్నారు.

# విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



**నెల్లూరు క్రైమ్, జూన్ 30, ప్రభాతవార్త** పోలీసు సిబ్బంది సమస్యలపై ప్రతి శుక్రవారం నిర్వహించి పోలీసు వెల్ఫేర్ డేను జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి విరమణ పొందిన అధికారుల(ఎస్ఐ, హెచ్‌సీ) పెండింగ్ ఇంక్రిమెంట్స్ సమస్యలను అలసత్వం లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. విది నిర్వహణలో భాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పదవి విరమణ పొందిన సిబ్బంది, అనారోగ్యం, బదిలీలు, ప్రమోషన్స్, క్రమశిక్షణ చర్యలు, పదవీ విరమణకు దగ్గరగా సర్వీసుకు సంబంధించిన అర్జీలను సిబ్బంది నుండి స్వయంగా స్వీకరించి, నిశితంగా పరిశీలించి వారితో ముఖాముఖిగా మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకొని సాధ్యమైనంత వరకు సహాయం చేస్తానని తెలిపారు. వృత్తిపరమైన ఆరోగ్యపరమైన, మహిళా కానిస్టేబుల్స్ సమస్యల అర్జీలపై సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కామాక్షితాయికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, జూన్ 30, ప్రభాతవార్త** విడవలూరు కామాక్షి నగర్‌లో వెలసియున్న శ్రీ కామాక్షి తాయికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు అత్యంత వైభవంగా చేశారు. రాత్రి కుంకుమార్చన, పూల అలంకరణ అమ్మవారికి అలంకరించడంతో భక్తులకు మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా కోడూరు మల్లేశ్వరి, ఆలయ సేవకులు వ్యవహారించారు.

## శ్రీ అంకమ్మ తల్లికి బియ్యపు కోల



**విడవలూరు, జూన్ 30, ప్రభాతవార్త** గ్రామ దేవతగా వెలసిఉన్న శ్రీ అంకమ్మ తల్లికి తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా శుక్రవారం బియ్యపు కోలా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి వివిధ రకాల పూజలు చేశారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక పూల అలంకరణ అలంకరించారు. రాత్రి అమ్మవారికి ఉత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వీధి వీధినా మహిళలు అమ్మవారిని దర్శించుకుని వారి మొక్కులు తీర్చుకున్నారు. విద్యుత్ ప్రత్యేక అలంకరణ అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా పాశం అమర్నాధ్‌రెడ్డి, కాకు మధుసూదన్‌యాదవ్‌లు వ్యవహారించారు. ఆలయ అర్చకులు, పేదలు పాల్గొన్నారు.

## వాసవీ అమ్మవారికి శాఖాంబరి అలంకారం



**కావలి, జూన్ 30 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీ మాతకు శుక్రవారం వివిధ కూరగాయలతో ప్రత్యేకంగా శాఖాంబరి అలంకారాన్ని ఆలయ పూజారి సుబ్బు స్వామి చేశారు. ఆలయ కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి శాఖాంబరి అలంకారంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఎక్కువ మంది తరలివచ్చి అమ్మవారి శాఖాంబరి అలంకారాన్ని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కోవూరు, జూన్ 30 ప్రభాతవార్త :** గ్రామాల్లోని పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వలన దోమలు చేరి అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందని జిల్లా మలేరియా అధికారి హుసేనమ్మ అన్నారు. కోవూరు మండలం చుండుగుంట గ్రామంలో శుక్రవారం డ్రైడే కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలకు పలు ఆరోగ్యపరమైన విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచినీటి నిల్వలు ఎక్కువగా ఉండడం వలన దోమ లార్వాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ప్రజలకు పలు ఆరోగ్యపరమైన విషయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మలేరియా నివారణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మల్లికార్జున, కోవూరు సబ్ యూనిట్ అధికారి నాగరాజు, సూపర్‌వైజర్ ఇలియాజ్, ఆరోగ్య సిబ్బంది శ్రీనివాసులురెడ్డి, శాంతి, తదితరులు ఉన్నారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన వికాస్‌మర్మత్



**నెల్లూరు కార్పొరేషన్, జూన్30, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 13/2,1/2 బాలాజీనగర్, కల్లీకాలనీ వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్‌మర్మత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్‌స్ట్రక్షన్ రిజిష్టర్, నోటీసుబోర్డు, హాజరు రిజిష్టరు, స్పందన రిజిష్టర్లను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయ కార్యదర్శులను నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవాపోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లానును అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు-నేడు పనుల పురోగతి, ఆస్తిపన్ను, యూజర్ చార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలి సూచించారు. ప్రజలకు అందించే సేవలలో నిబద్ధత పాటించాలని, తనకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. జగనన్న కాలనీ లేఅవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. స్థానిక 1వ డివిజన్ కల్లీ కాలనీ సమీపంలో రేపు నిర్వహించునున్న జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. జగనన్న సురక్ష పథకం పాదర్శకంగా అందరికీ చేరువయ్యేలా ప్రతి సచివాలయ సెక్రటరీ కృషి చేయాలని సూచించారు. ఫిర్యాదులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు అందించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# నేటి నుంచి 9 సచివాలయాల్లో సేవలు



**కోవూరు, జూన్ 30 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని 9 సచివాలయాల ప్రాంతాల్లో జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి ఆయా సచివాలయాల ప్రాంతాలోని ప్రజలకు సేవలు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి అన్నారు.

కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ పథకానికి సంబంధించి చేపట్టవలసిన ఏర్పాట్లు, ఇంటిగ్రేటెడ్ సర్టిపికేట్లు, తదితర విషయాలపై ఎంపీడీవో శ్రీహరితో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక బృందానికి తహసీల్దార్, మరో బృందానికి ఎంపీడీవో ఉంటారన్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు , తదితర అంశాలపై ఐదు మండలాల్లోని ఎంపీడీవోలు, తహసీల్దార్లతో చర్చించడం జరిగిందన్నారు. ఈ సపథకం కింద ప్రజలకు ఉచితంగా సేవలు అందించడమే దీని యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు.

## ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం



**సైదాపురం జూన్ 30 ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చాగణంరాజుపాళెం గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళుతు ఆయా కుటుంబసభ్యులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటు ప్రభుత్వం ద్వారా పొందిన సంక్షేమపథకాల గురించి వివిస్తు లబ్దిదారులకు బుక్‌లేట్ అందించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో అభివృద్దే లక్ష్యంగా అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమపథకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ఈకార ్యక్రమంలో ఎంపిడిఓ మీసాల వెంకటేశ్వర్లు, తహసిల్దారు ఎన్ శ్రీనివాసులు, నాయకులు నందిమండలం అభిరాజు గ్రామ సర్ప ంచ్ వెంకటరమణమ్మ, సొసైటీ చైర్మన్ శివకుమార్, జడ్‌పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య, నాయకులు ప్రభాకర్‌రెడ్డి ,రాంగో పాల్‌రెడ్డి, ఈశ్వర్ రాజు, వరప్రసాద్‌రాజు, కమలపూడి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రాజు, మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని సన్మానించిన కాకి శ్రీనివాసులు

**ఉదయగిరి జూన్ 30 ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని నియమించిన తరువాతనియోజకవర్గ నలుమూలల నుండి వైఎస్‌ఆర్‌సిపి అభిమానులు ఆయనను కలవడం జరిగింది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కాకి శ్రీనివాసులు ఆయన అనుచర గణంతో భారీగా తరలివెళ్ళిమేకపాటి రాజగోపాల్‌రెడ్డిని మర్యాదపూర ్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆయనను శాలువతో సత్కరించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అందరికి సుపరిచితమైన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధితోపాటు ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీల అభివృద్ధికోసం పాటుపడే వ్యక్తి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో కాకి శ్రీనివాసులుతోపాటు ఎస్‌సి, ఎస్‌టి, బిసి నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంతో సమస్యలు పరిష్కారం



**బుచ్చి జూన్ 30 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒక అద్భుతమని బుచ్చిరెడ్డి పాళెం నగరపాలక పంచాయితీ 7 వవార్డు కౌన్సిలర్ షేక్ షకిలా బేగం కొనియా డారు. 7 వవార్డులు జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె సచివాలయ సిబ్బందితో ,వాలింటర్లతో కలిసి ప్రతి ఇంటికి తిరిగి వారికి వారికి జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన కల్పించారు. అనంతరం వారి సమస్యలను తెలుసుకున్నారు. ఏదైనా సర్టిఫికేట్లు అవసరమైన వారు ఈకార్య క్రమంలో తీసుకోవచ్చునని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీనాయకులు షేక్ అల్లాబక్ష, సచివాలయ సిబ్బంది, వాలింటరీలు పాల్గొన్నారు.

## టీడీపీ సమావేశం



**ఉదయగిరి జూన్ 30 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని కొండాయపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీనిర్వహించిన కార్యక్రమంలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు ముఖ్య అతిధిగా పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ హ యంలో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరించారు. వైసిపి ప్రభుత్వం విజయంలోను ఒక ఎంపిటిసి, ఒక సర్పంచ్ తెలుగుదేశం పార్టీ తరపున గెలిచి కొండాయపాళెం గ్రామంలో తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని నిరూపించిందని అన్నారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా బొల్లినేని రామారావు ఆగ్రామంలో బసచేస్తారని తెలిపారు.

## మరణం లేని జననం - తరతరాలకు ఆదర్శం



**వింజమూరు, జూన్30ప్రభాతవార్త:** స్వర్గీయ నందమూరి తారకరామారావుది మరణం లేని జననమని, తరతరాలకు ఆదర్శమని నిరుపేదల గుండెల్లో కొలువైన దేవుడని ఉదయగిరి తాజా, మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావ్, కంభం విజయరామిరెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం బత్తినవారిపల్లి గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావ్ కాంస్య విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలకు బత్తినవారిపల్లి గ్రామస్తులు మేళతాళాలతో, బాణాసంచా మోతలతో అపూర్వ ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్క రించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు చాటిచెప్ప డంలో భాగంగా తెలుగువారి కోసం తెలుగుదేశంపార్టీని స్థాపించి 9నెలల కాలంలోనే అధికారాన్ని చేపట్టిన గొప్ప నాయకుడు ఎన్‌టిఆర్ అన్నారు. ఆయన పాలనలో సంక్షేమం, అభివృద్ధి నేటికీ కన్పిస్తుందన్నారు. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం అందరి అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి కన్వీ నర్ గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులుయాదవ్, మాజీ కన్వీనర్ మంచాల శ్రీనివాసులునాయుడు, నాయకులు గురజాల వాసునాయుడు, కొండపల్లి వెంక టేశ్వర్లునాయుడు, పాములపాటి మాల్యాద్రి, తిరుపతాచారి, ఎస్సీ ఎల్ అధ్యక్షుడు గంగపట్ల వెంగయ్య, ఐటి డిపి మండల కార్యదర్శి ఆరికొండ శ్రీనివాసులు, దిండు మహేష్, కాకి ప్రసాద్, కూనల వెంకటేశ్వర్లు, మబ్బు బుచ్చయ్య, కాకర్ల హుసేన్‌నాయుడు, సీతారామపురం మాజీ జడ్పీటిసి సభ్యులు కలివెల జ్యోతి, అబ్బ య్య నాయుడు, మధుసూధన్, పోలుబోయిన శ్రీకాంత్ , తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జ్ నర్సింహయాదవ్, మనం ఫౌండేషన్ చైర్మెన్ మన్నేటి వెంకటరెడ్డి, చెన్నుపాటి ప్రసాద్, చావా మహేంద్ర, మహబూబ్‌బాషా, రైతు నరేంద్ర, గంజాం రాఘవేంద్ర, కాకర్ల వెంగళరావ్, మాల్యాద్రి, కూనల మాలకొండయ్య(చెన్నయ్య), గోళ్ళ రమణయ్య, బి.వెంకటరామారావు, ఒంటేరు జయచంద్రారెడ్డి, ఏలూరు గురవయ్యనాయుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## వైభవంగా పాండురంగస్వామి గ్రామోత్సవం



చేజర్ల, జూన్30ప్రభాతవార్త: చేజర్ల మండలం ఏటూరులో పాండురంగస్వామి గ్రామోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. గురువారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పండరిభజనలు , కోలాటాలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున పండరిభజన గురువు చీర్లశీనయ్యదాసు ఆధ్వర్యంలో అగ్నిగుండ ప్రవేశం చేశారు. అనంతరం శుక్రవారం ఉదయం పాండురంగస్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులకు భిన్నంగా స్వామివారిని గ్రామస్తులంతా కలసి మోసుకుంటూ గ్రామోత్సవం నిర్వహించారు .బాణాసంచా మోతలు, మంగళవాయిధ్యాలు, అంగరంగ వైభవంగా స్వామివారి గ్రామోత్సవం జరిగింది. మహిళలు, పిల్లలు భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవంలో పాల్గొన్నారు.

## యువగళం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఉదయగిరి జూన్ 30 ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు ఆద్వర్యంలో నిర్వహించినభవిష్యత్తుకు గ్యారంటీ చైతన్యరథయాత్ర భారీ జన సందోహం మద్య ఉదయగిరి బస్టాండ్ సెంటర్ పసుపు మయం అయింది. ఈకార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు మాట్లాడుతు జులై 11 వ తేది నారాలోకేష్ యువగళం యాత్ర ఉదయగిరికి వస్తుందని ఆకార్యక్రమంలో నారాలోకేష్‌కి పెద్దఎత్తున అభిమానులు స్వాగతం పలకాలని కోరారు. వైసిపి రాబోయే రోజులలో గెలిచే అవకాశం లేదని ప్రజలు తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్దిని గుర్తు చేసుకుంటున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఉదయగిరి దాపరిపల్లి పూసల కాలనీకి చెందిన వైఎస్‌ఆర్ సిపి కుటుంబాలు మైనార్టీ కుటుంబాలు బొల్లినేని రామారావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. వారిని తెలుగుదేశం పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచలబాబుయాదవ్, మండల కన్వీనర్ బయ్యన్న, ఎస్‌సిసెల్ అద్యక్షులు కాకి ప్రసాద్, వెంకటరెడ్డి, సయ్యద్‌బాషా, శివా, సందాని నల్లిపోగు నరసింహులు, బారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న చెబితే అబద్ధమా...చంద్రబాబు చెబితే వేదమా !



**కావలి, జూన్ 30 ప్రభాతవార్త** ప్రజల్ని మోసం చేస్తే ఏ విధంగా ప్రజలు తిరగబడతారో ఈ రోజు నారా చంద్రబాబునాయుడుకు అర్ధమైందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దుయ్యబట్టారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తనదైన శైలిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పిన మాట చేసి చూపిస్తున్నాడన్నారు. 85 శాతం సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. జగనన్న చెబితే అబద్దమంటూ...చంద్రబాబు చెబితేనే వేదమంటూ ఆయన, ఆయన పచ్చ మీడియా ప్రచారాన్ని ప్రజలు తిప్పికొడుతున్నారన్నారు. ఎన్నికల సమయం రావడంతో కర్ణాటక రాష్ట్రాన్ని కాపీ కొడుతూ చంద్రబాబు పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అందజేస్తానని చెప్పడం పట్ల ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మొన్నటి దాకా సచివాలయ వ్యవస్థ వల్ల రాష్ట్రాభివృద్దికి నష్టం వాటిల్లిదంటూ తాను అధికారంలోకి వస్తే వ్యవస్థను రద్దు చేస్తానని చెప్పాడన్నారు. ఇప్పుడేమో అధికారంలోకి వస్తే ఈ వ్యవస్థను కొనసాగిస్తానని చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో మళ్లీ జగనన్న పూర్తి మెజార్టీతో అధికారం చేపట్టడం ఖాయమన్నారు.

**కావలిలో రౌడీయిజం ఎక్కడ వుంది...** కావలి నియోజకవర్గం ప్రశాంతతకు మారుపేరు అని ఇక్కడ రౌడీయిజం ఎక్కడ వుందని ఆయన టిడిపి నేతలను ప్రశ్నించారు. ఇక్కడ కలికి యానాదిరెడ్డి, మాగుంట పార్వ తమ్మ, కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, తాను ఎమ్మెల్యేలుగా పనిచేసామన్నారు. ప్రస్తుతం తాను రెండో సారి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నానన్నారు. రౌడీయిజం అంటూ మాకు ఎవరికి తెలియదన్నారు. వైసిపి పార్టీ వాళ్లు కొట్టుకున్నా టిడిపి రాజకీయం చేస్తుందన్నారు. ఎవరు ఘర్షణపడ్డా వైసిపిపై బురదజల్లడం టిడిపి నాయకులకు, పచ్చ మీడియాకు అలవాటైందన్నారు. అల్లూరు, దగదర్తి, జలదంకి నుంచి ఇటీవల కొంత మంది రాకపోకల వల్లే ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు తెలుస్తుందన్నారు. అంతేతప్ప కావలిలో రౌడీయిజం లేకపోతే ఈ టిడిపి నేత అణిచివేసేది ఏమిటంటూ మాలేపాటి వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న వారందరిని ఒక్కసారి మీడియా పరిశీలించాలన్నారు. ఏ ఒక్కరు తప్పు చేసే వారు కాదన్నారు. వైసిపి పార్టీ అభివృద్ధికి పనిచేసేవారన్నారు. అంతేతప్ప తప్పు చేసే వారు తమ పార్టీలో వుండరన్నారు. విమర్శలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి నేతలు జంపాని రాఘవులు, కుందుర్తి శ్రీనివాసులు టిడిపి నేత మాలేపాటిపై విరుచుకుపడ్డారు. ఈ సమావేశంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి కామయ్య, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరి చినపుల్లయ్య, పొనుగోటి అనూరాధ, కలికి శ్రీహరిరెడ్డి, నాగాచారి, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), కలికి శ్రీనివాసులురెడ్డి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని మాట్లాడారు.

## జగనన్న సురక్షపై అవగాహన

**ఇందుకూరుపేట, జూన్ 30, ప్రభాతవార్త** కోడూరు పంచాయతీలో జగనన్న సచివాలయ కమిటీ ఇన్‌ఛార్జి తలమంచి సురేంద్రబాబు శుక్రవారం మాచర్ల వారిపాలెం, వరకవిపూడి, ఈదురు, కోడూరు సచివాలయాల్లో జగనన్న సురక్ష పథకంపై వాలంటీర్లకు, గృహసారధులకు సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనేక విషయాలను ప్రభుత్వం పరంగా జరుగుతున్న అభివృద్దిని వివరించారు. ఈ సర్వే ద్వారా 11 రకాల పత్రాలు ఆధార్ కార్డు, రేషన్ కార్డులో గల సవరణలు సరి చేసుకోవచ్చున్నారు. 29 రాష్ట్రాలలో మన రాష్ట్రం అగ్రగామిగా ఉండటాన్ని గుర్తు చేశారు. కోడూరు సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వాలంటీర్లను సేవా మిత్రతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు కావల్‌రెడ్డి, రంగారెడ్డి, కోడూరు దిలీప్‌రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, ఆగాల శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భవష్యత్తుకులో నీకు గ్యారెంటీ లేదు.. నీ పార్టీకి భవిష్యత్తు లేదు



**కొడవలూరు జూన్ 30 ప్రభాతవార్త:** భవష్యత్తుకులో నీకు గ్యారెంటీ లేదు.. నీ పార్టీకి భవిష్యత్తు లేదు అని టీటీపీ పార్టీ కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు హెచ్చరించారు. కొడవలూరు మండలం, నార్తురాజుపాలెంలోని వైసీపీ కార్యాలయం నందు శుక్రవారం మండల నాయకులతో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు జగనన్న సురక్ష కార్యక్రమం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకొని, ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లటం ద్వారా ప్రజలు సమస్యలు తీర్చే నేపద్యంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతూ మధ్యంతరంగా అగి ఉన్నా లబ్ధిదారులకు పథకాలు అందించే దిశగా మండలంలో ఎపిడీవో, తహసీల్దారుతో, గ్రామ కార్యదర్శి, విఆర్‌వో, సంచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లతో టీంగా ఏర్పాటు చేసి లబ్ధిదారులు తిరిగి పథకాలను పొందే దిశగా ఈ కార్యక్రమమును నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొని, కావలసిన సర్టిఫికేట్స్ పొందాలని తెలిపారు. ప్రతి ఒక్కరు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఇకపోతే టీడీపీపార్టీ తలపెట్టిన చైతన్య రథయాత్ర భవిషత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి గమేష ఫ్యాక్టరీ వద్ద సెల్ఫీ చాలెంజ్‌లో వైసీపీ పార్టీ యువతకు ఉద్యోగ నియమకాల చేయటంలేదని తప్పుడు ప్రచారం చేయటం మంచిది కాదు అని ఎదేవా చేశారు. అసలు గమేష ఫ్యాక్టరీ 2017సంవత్సరంలో ప్రారంభించారని అప్పటి ప్రభుత్వం టీడీపీదేనని, ఎమ్మెల్యేగా పోలంరెడ్డి శ్రీనివాలురెడ్డి ఉన్నారు అని తెలిపారు. అప్పుడు మీరు ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో స్థానికంగా ఫ్యాక్టరీ ప్రారంభిస్తే 75శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి వెల్లడించారు, అన్న విషయాన్ని మరోక్కసారి ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి గుర్తి చేశారు. ఏ విమర్శ చేసేటప్పుడు, ముందు వేనుక తెలుసుకోని విమర్శించాలని హెచ్చరించారు. సెల్ఫీలు మాని వాస్తవానికి దగ్గర ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, షేక్. కిరిముల్లా, చెక్క మనోహార్, సునీల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, ఆవుల శ్రీనివాసులు, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేడు సిరిపురం, ఆముదాలదిన్నె సచివాలయాలలో జగనన్న సురక్ష

కావలి, జూన్ 30 ప్రభాతవార్త కావలి రూరల్ మండలంలోని సిరిపురం, ఆముదాలదిన్నె గ్రామ సచివాలయాలలో శనివారం జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కావలి ఎంపిడివో ఎ.వి.కృష్ణమోహన్‌రావు తెలిపారు. సురక్ష సర్వేలో ఎవరైతే సర్టిఫికేట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారో వారందరికి సర్టిఫికేట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అర్జీదారులు ప్రతి ఒక్కరు క్యాంప్‌కు హాజరుకావాలని ఆయన తెలిపారు.

## 6వ డివిజన్‌లో తాగుతీటి సమస్యను పరిష్కరించాలి



**నెల్లూరు, జూన్30 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక 6వ డివిజన్ పరిధిలోని అరుంధతిపాలె ంలో తాగునీటి సమస్యను తక్షణం పరిష్కరించాలని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ డిమాండ్‌చేశారు. శుక్రవారం ఆయన డివిజన్ ఇన్‌చార్జ్ సుమంత్‌తో కలిసి స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ ప్రాంతంలో సుమారు 100 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారని, గత మూడురోజులుగా వీరికి తాగునీరు సరఫరా నిలిచిపోయిందన్నారు. నగరానికి నీటిని అందించేందుకు పెన్నా పక్కనే నగరవాసులకు మాత్రం నీటి కొరత ఏర్పడటం దారుణమన్నారు. నాయకులు, అధికారుల అసమర్ధతే ఇందుకు కారణమన్నారు. గతంలో కలుషిత నీరు ఈ ప్రాంతంలో సరఫరా అయ్యిదని, ప్రస్తుతం అసలు నీరే అందటం లేదన్నారు. తక్షణం ఈ సమస్యను కమిషనర్ దృషికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుమంత్, ప్రశాంత్‌గౌడ్, తేజ, రాజు, సుందరం, వంశీ, ప్రభు, సుదాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు బహుమతి



**సంగం జూన్ 30 ప్రభాతవార్త** సంగం మండలం గాంధీజనసంఘం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో పదోవతరగతిలో ప్రధమ, ద్వితీయ, తృతీయ, స్థానం సాధించిన జె సౌజన్య ,అబ్దుల్ రషీద్, పెంచలగీతేషలకు జగనన్న ఆణిముత్యాలు కింద 3 వేలు, 2 వేలు, వెయ్యిరూపాయాలు నగదు బహుకరించారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థి ప్రముఖ సైంటిస్టు నవీన్ తండ్రి పెంచలయ్య పాఠశాల ప్రధమస్థానం సాధించిన సౌజన్యకు 5 వేలు ద్వితీయ బహుమతి సాధించిన అ బ్దుల్ రషీద్‌కు 3 వేలు బహుమతిని అందిం చా రు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానిక 51,116 బహుకరణ



**బుచ్చి జూన్ 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీకి చెందిన గుబ్బా వెంకటేశ్వర్లు వారి కుటుంబసభ్యులుజొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి నిత్యాన్నదానానికి 51,116 రూపాయాలు విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, దాతలకు శ్రీవార్ల దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామి అమ్మవార్ల శేష వస్త్రం, కుంకుమ, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అర్హులందరికి పూర్తి స్థాయిలో న్యాయం చేసేందుకే 'జగనన్న సురక్ష'



**కావలి, జూన్ 30 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు అందని అర్హుల్ని గుర్తించి వారికి ఈ పథకాలు వంద శాతం వర్తింపజేసేందుకే 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కు మార్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం నెల రోజుల పాటు జరుగుతుందన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది, అధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని పథకాల ఫలాలు అందని అర్హుల్ని గుర్తిస్తున్నారన్నారు. వారికి అక్కడికక్కడే ఒక టోకెన్ ఇస్తున్నారన్నారు. జగనన్న సురక్ష సర్వే పూర్తయిన వారం తర్వాత క్యాంప్‌లు నిర్వహించి ఆ సచివాలయ పరిధిలోని అర్హులకు సమస్యల్ని పరిష్కరించడం జరుగుతుందన్నారు. జనన, మరణ, ఇన్‌కమ్ సర్టిఫికేట్లు, రైస్‌కార్డులు, రైతులకు కల్టివేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. పథకాలు అందని మిగిలిన అర్హులందరికి ఈ పథ కాలను వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను ముఖ్య మంత్రి జగనన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. అర్హులందరిని జగనన్న ఆదుకుంటాడని ఎవరికి ఎటువంటి సందేహం అక్కరలేదన్నారు. ఎంతో ముందు చూపుతో జగనన్న ఈ సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అర్హుల్ని గుర్తించి ఆదుకుంటున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం సియం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. జగనన్న ఆదేశాల బాటలో తాను పయనిస్తూ కావలి నియోజ కవర్గంలోని రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాల్ని అందజేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారితో ముచ్చటించి వారి సమస్యల్ని తెలుసుకోవడం జరిగిందన్నారు. ఆ ఇంట్లో తనను ఒక కుటుంబ సభ్యుడుగా బావిస్తూ స్వాగతం పలకడం తనకెంతో సంతోషంగా వుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం పట్ల నిరంతరం పాటుపడుతున్నానన్నారు. ఈ సమావేశంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి నేతలు జంపాని రాఘవులు, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి సోదరులు, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరి చినపుల్లయ్య, పొనుగోటి అనూరాధ, కలికి శ్రీహరిరెడ్డి, నాగాచారి, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), కలికి శ్రీనివాసులురెడ్డి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని మాట్లాడారు.

## సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్



**సంగం జూన్ 30 ప్రభాతవార్త** సంగం మండలం సర్వసభ్య సమావేశాని ముఖ్యఅతిధిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మపాల్గొన్నా రు. ఈకార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షురాలు కంతాబత్తిన పద్మావతమ్మ వ్యవహా రించారు. జడ్‌పిటిసి రావుల లక్ష్మీ, మండల ఉపాధ్యాక్షురాలు తలపల ఇందిరమ్మ, ఆమెను స్వాగతిం చారు. అనంతరం నాయకులు వైసిపి నాయకులు కంతాబత్తినరఘునాదరెడ్డి ,సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి పలు వురు నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడుతు జిల్లా పరిషత్ గ్రాంటులు ఇచ్చిన పనులు జరగలేదని ఆమె అసహనం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్‌కు సంబంధించి ఎటువంటి అవసరం వచ్చిన ఆదుకుంటామని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ గోపి, ఇన్‌చార్జి తహసిల్దారు అశోక్, ఏపిఎం విజయలక్ష్మీ, ఐసిడిఎస్ సిడిపి జైన్ కుమార్ ,అడిషనల్ సిడిపిఓ, సూపర్‌వైజర్ పద్మవాతి, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష అవగాహన కార్యక్రమం



ఉలవపాడు, జూన్30, ప్రభాతవార్త మండలంలోని మన్నేటికోట, ఆత్మకూరు గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ వెలిచర్ల ధనకోటి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో వాలంటీ ర్లు, గృహసారధులు, ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి అందించే సంక్షేమ పథకాల గురించి సాంకేతిక లోపాల వల్ల సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వాళ్ల సమస్యను పరిష్కరించే విధంగా పనిచేయాలన్నారు. జగనన్న సురక్షలో భాగంగా 11 ఉచిత సేవలు ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఎంఎల్ఓ గోపి, సచివాల య కన్వీనర్లు నూకసాని చంద్రశేఖర్, అమ్మనబ్రోలు వెంకటేశ్వర్ల ,రావినూతల రత్నం, వెంకట్రామిరెడ్డి, సచివాలయ కన్వీనర్ నిరుపమ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోళ్ల వ్యర్థాలు అడ్డుకున్న గ్రామస్తులు



**బుచ్చి జూన్ 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కాగులుపాడు గ్రామంలో కోళ్ళ మాంసం వ్యర్ధాలను రొయ్యల గుంటలకు తీసుకొని వస్తున్న మినిలారీలను గ్రామస్తులు అడ్డుకున్నారు. వాహనాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతు నిత్యం కాగులుపాడు గ్రామానికి కోళ్ళ వ్యర్ధాలు వేసుకొని వచ్చే వాహనాలు విచ్చలవిడిగా వస్తున్నాయని వాహనాలు వెళ్లేసమయంలో వచ్చే వాసన భరించలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. స్కూల్‌కి ,వైద్యశాలకు సమీపంలో గుంటలలో కోళ్ల వ్యర్థాలు వేస్తున్నారని అందువల్ల విద్యార్దులు,ఉపాధ్యాయులు,వైద్యశాల సిబ్బంది గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని గ్రామాలలో ఉన్న రొయ్యల గుంట విషయం విచారణ జరిపించాలని ఆయన కోరారు.

## రేషన్ డీలర్ల ఆత్మీయ సభను జయప్రదం చేయండి



**బిట్రగుంట, జూన్ 30 ప్రభాతవార్త** రాష్ట్రంలోని రేషన్ డీలర్ల భద్రత, భరోసా కోసం విజయవాడలో నిర్వహించే రాష్ట్ర డీలర్ల ఆత్మీయ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర యునైటెడ్ రేషన్ డీలర్ల సంఘం కోశాధికారి సుదర్శన రమేష్ పిలుపునిచ్చారు. బోగోలులోని షిర్డీ సాయిబాబా కళ్యాణమండపంలో శుక్రవారం జరిగిన మండల రేషన్ డీలర్ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 29 వేల మంది రేషన్ డీలర్లు ఉద్యోగ భద్రత లేకుండా జీవిత భరోసా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై చర్చించి ప్రభుత్వ పెద్దలతో ఒక అంగీకారం కోసం ఆత్మీయ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ సభకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి ఆరుమూడి నాగేశ్వరరావు, మాజీ మంత్రి కొడాలి నాని, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారన్నారు. డీలర్ల భవిష్యత్ కోసం నిర్దేశించిన ఈ సభకు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు జనపాల సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీలర్ల సమస్యల కోసం రాష్ట్ర అధ్యక్షులు మందాటి వెంకట్రావు ఆధ్వర్యంలో పనిచేస్తున్న కోశాధికారి సుదర్శన రమేష్‌ను ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు సి.హెచ్.శీనయ్య,మండల మాజీ అధ్యక్షుడు బచ్చు మాలకొండయ్య, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## నేటి నుంచి జగనన్న సురక్ష

**బిట్రగుంట, జూన్ 30 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని గ్రామ సచివాలయాలలో నేటి నుంచి నిర్దేశించిన తేదిలలో షెడ్యూల్ ప్రకారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. మండలంలోని గ్రామ సచివాలయాలకు రెండు టీములుగా ఎంపిడివో, డిప్యూటీ తహశీల్దార్, తహశీల్దార్, ఇవోపిఆర్‌డిల నాయకత్వంలో అధికారులు సచివాలయాలను సందర్శిస్తారన్నారు. ఇటీవల గ్రామ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారికి అవసరమైన ధృవపత్రాలు నమోదు చేసుకున్నారని ఈ అధికారుల టీములు లబ్దిదారులకు ఎటువంటి రుసుము లేకుండా పత్రాలు అందజేస్తారని వివరించారు.

## అందరి సహాయ సహకారాలతో ఉన్నతమైన వైద్యసేవలందించా



**కావలి రూరల్, జూన్ 30 ప్రభాతవార్త** అందరి సహాయ సహకారాలతో కావలి ఏరియా వైద్యశాలలో కరోనా కష్టకాలంలో ఉన్నతమైన వైద్య సేవలు అందించి అందరి ప్రశంసలు అందుకోవడం జరిగిందని కావలి ఏరియా వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మండవ వెంకటేశ్వర్లు తెలిపారు. కావలిలోని పులిమి కృష్ణారెడ్డి మినీ ఫంక్షన్ హాలులో శుక్రవారం డాక్టర్ మండవ వెంకటేశ్వర్లు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఏరియా వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది, కావలి ఐయంఎ డాక్టర్లు. పట్టణంలోని ప్రముఖులు పాల్గొని డాక్టర్ మండవ వెంకటేశ్వర్లు దంపతులను దుశ్సాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మండవ వెంకటేశ్వర్లు మాట్లాడారు. తాను 31 సంవత్సరాలు వైద్య వృత్తిలో ఎన్నో చోట్ల పనిచేసి ఇక్కడ పదవీ విరమణ చేయడం జరిగిందన్నారు. అందరి సహాయ సహకారాలతో మెరుగైన సేవలందించానని తెలిపారు.ముఖ్యంగా నా భార్య ఇందిర సహకారం మరువలేని దన్నారు.నేను ప్రాథమిక విద్యాభ్యాసం చదువుతున్న రోజుల్లో నన్ను అందరూ డాక్టర్‌గా డిసైడ్ చేయడం జరిగిందన్నారు. ముక్కు సూటి మనస్తత్వం కల్గిన వాడినని తెలిపారు. నేను ఫిజీషియన్‌గా పనికి వస్తానే తప్ప సర్జన్‌గా పనికిరానని ఎప్పుడో అర్థమైందన్నారు. కరోనా కష్టకాలంలో కావలి ఏరియా వైద్యశాలలో రెండు సార్లు మెడికల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టి ఉన్నత వైద్యసేవలు అందించడం జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో 120 బెడ్లను ఏర్పాటు చేసి సెంట్రల్ ఆక్సిజన్‌ను కరోనా సమయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ సమయంలో మూడు నెలల్లో 300 మంది కరోనా కాటుకు దురదృష్టవశాత్తు మరణించడం జరిగిందన్నారు. చనిపోయిన వారందరికి మున్సిపాల్టీ సహకారంతో అంత్యక్రియలు జరిపించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో 25 కోట్ల రూపాయలతో అత్యాధునిక వసతులతో భవన సముదాయాన్ని నిర్మించడం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ 31 సంవత్సరాల సుదీర్ఘ వైద్య వృత్తిలో ఎన్నో అవార్డులు, పురస్కారాలు స్వీకరించడం జరిగిందన్నారు. నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఏరియా వైద్యశాల సూపరిం టెండెంట్ డాక్టర్ పద్మావతి, ఆర్‌యంవో డాక్టర్ ప్రమీలారాణి, విశ్రాంత డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుబ్బారావు, కావలి ఏరియా వైద్యశాల విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ కె.సుబ్బారావు, విశ్రాంత డాక్టర్ రమణయ్య, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ హరిత, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ విజయవాణి, డాక్టర్ రోహిత్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ రోజ్‌లిన్‌పాల్, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ మాల్యాద్రి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ నాగభార్గవి, డాక్టర్ విజయశ్రీ, కలికి శ్రీహరిరెడ్డి, యం.మాలకొండారెడ్డి, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం



**నెల్లూరు క్రైమ్, జూన్ 30, ప్రభాతవార్త** పోలీసు శాఖలు సుదీర్ఘకాలం విధులు నిర్వర్తించి శుక్రవారం పదవి విరమణ పొందుతున్న పి.ఈశ్వరయ్య, ఈ.పుల్లయ్యలను శాలువాతో సత్కరించి మెమోంటో అందజేసి ఆత్మీయ ఘన వీడ్కోలు పలికారు అడిషనల్ ఎస్పీ హిమవతి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవి విరమణ పొందడం అభినందనీయమని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఎప్పుడైనా ఎక్కడైనా ఎలాంటి అవసరం వచ్చినా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిమవ డీఎస్పీ(హెచ్‌జీ) ఎస్.చంద్రమోహన్, ఆర్ఐ పౌల్ రాజ్, ఏఓ ఎం.విజయకుమార్, పి.సూపరింటెండెంట్ శిరీష, జూనియర్ అసిస్టెంట్ ఎస్‌వి అంజనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో ప్రతిభా పురస్కారాలు




**కావలి రూరల్, జూన్ 30 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రతిభా పురస్కారాల కార్యక్రమం జరిగింది. విశ్రాంత అధ్యాపకులు యం.వి.ప్ర సాద రావు సతీమణి స్వర్గీయ బి.వి.రత్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలలో శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల, కావలి పాతవూరు మున్సిపల్ ఉన్నత పాఠశాల, 8వ వార్డు యంపిఎల్ ఉన్నత పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో మార్కులు సాధించిన విద్యార్థులకు మెమోంటోలు, బహుమతులను కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సుబ్బారావు, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి ఎస్.కె.ఖాదర్‌బాషాలు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉన్నతశ్రేణి ఉపాధ్యాయుల బోధన వున్నందున విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తున్నారన్నారు. క్రమశిక్షణతో ఇష్టపడి, కష్టపడి చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలన్నారు. యం.వి.ప్రసాదరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కావలి పట్టణంలోని ఏడు ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాల్లోని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తానని తెలిపారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ అమర జ్యోతి, వైస్ చైర్మన్ సయ్యద్ ఘనిబాషా, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు ఎస్.కె.ఖాదర్‌బీ, ఉపాధ్యాయులు హయ్యూల్ హయ్యూమ్, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి మనసుకు నిలువెత్తు నిదర్శనం ప్రసన్న



**కొడవలూరు జూన్ 30 ప్రభాతవార్త:** కోవూరు నియోజకవర్గంలో తన తండ్రిపేరుతో నిర్వహిస్తున్న (నల్లపరెడ్డి శ్రీనివాసులురడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్) పేరుతో ఎందరినో అందుకుంటున్నారని.. ఇది అయన మంచి మనసుకు నిలువెత్తు నిదర్శనం అని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పేర్కొన్నారు. కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెం వైసీపీ కార్యలయం నందు శుక్రవారం స్థానిక వైసీపీ నాయకులు మధ్య గండవరం గ్రామనికి చెందిన కాలేబి అనే మహిళకు డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు చేతుల మీదగా 35వేల రూపాయలు విలుల గలిగిన ఎలక్ట్రిక్ ట్రైసైకిల్‌ను వితరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గడప గడల మన ప్రభుత్వం కార్యక్రమంలో గండవరం గ్రామలో స్థానిక నాయకులు, కాలేబి అను మహిళ అనారోగ్యంతో బాధపడుతుందని, దీని కారణముగా అమె నడవలేక పోతుందని ఎమ్మెలే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి విన్నవించగా వారు వెంటనే స్పందించి, తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మెమోరియల్ చార్టిబుల్ ట్రస్ట్ పేరుతో ఎలక్ట్రిక్ ట్రై సైకిల్‌ను ఇవ్వటం జరిగింది అని తెలిపారు. ఇదేకాక కోవూరు నియోజకవర్గంలో క్యాన్సర్‌తో బాధపడుతున్న వారికి, తండ్రి కోల్పోయిన పిల్లలకు,అనాధులకు కూడా భవిషతులో అర్థికంగా తోర్పడుతుందని ముందు చూపుతో వారి పై ఫిక్స్‌డ్ డీపాజిట్స్ చేయటం జరిగిందని అన్నారు. అంతేకాక నియోజకవర్గంలో మరెందరికో తన తండ్రిగారి పేరుతో అందుకుంటున్నారని, ఇది అయన మంచి మనసుకు నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, షేక్. కిరిముల్లా, చెక్క మనోహర్, సునీల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, ఆవుల శ్రీనివాసులు, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటనపై ప్రత్యేక సమీక్ష



**కోవూరు, జూన్ 30 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఇటీవల పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషకాలు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు. దీనికి సంబంధించి శుక్రవారం పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ రాధాకృష్ణారెడ్డి ప్రధానోపాధ్యాయులు నరసింమమూర్తితో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ పాఠశాలలో బాలికలకు సంబంధించి మరుగుదొడ్లకు గానూ తమ ట్రస్టు ద్వారా ప్రత్యేకంగా మోటార్ బిగించి మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా త్వరలో ఈ పాఠశాల ఆవరణంలో తమ ట్రస్టు ద్వారా సరస్వతి విగ్రహం ఏర్పాటు చేసేందుకు పలు ప్రణాళికలు కూడా ఈ సందర్భంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీతామాధురి, రత్నమ్మ, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, వంశీ, జగదీష్, తదితరులు ఉన్నారు.

## ప్రజలకు రక్ష జగనన్న సురక్ష




**ఆత్మకూరు,జూన్30ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రనజల సమస్యలను పరిష్కరించేందుకు అనేక రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అందులో భాగంగా జులై 1నుండి జగననన సురక్ష కార ్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, ప్రజల సమస్యలను నెలరోజుల్లో పరిష్కరించేందుకు ఈకార్యక్రమం ఉపయోగపడుతుందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరులోని క్యాంప్ కార్యాలయంలో పట్టణ వైసిపి నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గడపగడపకు మన ప్రభుత్వంతోపాటు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అలాగే ప్రస్తుతం సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈకార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి సచివాలయంలో ఈ కార్యక్రమం లాంచనంగా ప్రారంభమవుతుందని , జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమా, సొసైటీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, నాయకులు కొండా వెంకటేశ్వర్లు, ఆంద్రా సుబ్బారెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, బాలఅంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి

**కోవూరు, జూన్ 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం జగనన్న కాలనీలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని గాంధీ గిరి జన సంఘం జగనన్న కాలనీల్లో జరుగుతున్న నిర్మాణ పనులను శుక్రవారం ఆయన గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధ వయ్యతో కలిసి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఇటు వంటి మంచి అవకాశాన్ని లబ్దిదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



## వరిలో ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలి

**కోవూరు, జూన్ 30 ప్రభాతవార్త :** ఎడగారు వరిలో వ్యవసాయం చేస్తున్న రైతులు ఎరువుల యాజమాన్యం పచ్చిరొట్ట ఎరువుల వాడకంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఆత్మ కోఆర్డినేటర్ పి. సత్యవాణి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు, కోవూరు రైతుభరోసా కేంద్రాల్లో శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వ ర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పురుగుల మందుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడుకోవాలన్నారు. విచక్షణా రహితంగా మందులు వాడడం వలన సహజ మిత్ర పురుగులు అంతరించిపోయే అవకాశం ఉందన్నారు. దీనిని దష్టిలో పెట్టుకుని రైతులు తప్పనిసరిగా వ్యవసాయ సలహాలు, సూచనలు పాటించాలన్నారు. సహాయ వనయవసాయ సంచాలకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఎడగారు వరిలో నల్లి మాత్రమే అధిక ఉష్ణోగ్రత వలన కనిపిస్తుందని, దీని నివారణకు మందులు వాడాల్సిన అవసరం లేదని, సూక్ష్మ పోషకాలు అయిన జింక్, మాంగనీస్, బోరాన్ వంటివి పిచికారి చేసుకుంటే పైరుకు అధిక దిగుబడి, శక్తి వస్తుందన్నారు. జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకులు లక్ష్మీ మాధవి మాట్లాడుతూ ఎడగారు అయిన వెంటనే పచ్చిరొట్ట పైళ్లను సాగుచేసుకోవాలని సూచించారు. వీటి వలన భూమికి సహాజజీవం కోల్పకుండా భూమిలోని పోషకాలను పైరుకు అందిస్తాయ న్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సహయ వ్యవసాయ సంచాలకులు సుజాత, వ్యవసాయాధికారులు చక్ర వర్తి, మండల వ్యవసాయ అధికారిణి ఇందిరావతి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మాధవి, వీఏఏలు సుభాషిణి, వంశీ, చాద్విక, చైతన్య, శిరీష, మెహర్నిసా, వంశీలు ఉన్నారు.




## ఘనంగా పూలంగి సేవ



**కోవూరు, జూన్ 30 ప్రభాతవార్త** కోవూరు లోని జాతీయ రహదారి సమీపంలో ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో 21వ గురు పూర్ణిమ సప్తాహ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ మేరకు శుక్రవారం ప్ర ధాన అర్చకులు జగదీష్ స్వామి, పద్మనాభ స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి కాగడా హా రతి, పంచామృతాభిషేకం, శ్రీ సాయిన హ స్ర నామార్చన కార్యక్రమాలు సాంప్ర దా య బద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ , పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పందు వగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా దేగపూడి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరిం చారు.ఆలయంలో సాయినామ సంకీర్తన, సత్సంగ కార్యక్ర మాలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ మేనేజింగ్ ట్రస్టీ పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, మేనేజర్ వెంకటరమణారెడ్డి, భక్తులు ఉన్నారు

## నారాయణ ఎమ్మెల్యే అవడం ఖాయం



**నెల్లూరు జూన్ 30, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల 2024ల్లో తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ తిరుగులేని మెజార్టీతో నగరంలో గెలవడం ఖాయమని తెలుగుదేశం పార్టీ బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ములుముడి బస్టాండు సెంటర్‌లో పొంగూరు నారాయణని నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించిన సందర్భంగా ధర్మవరం ఆధ్వర్యంలో నారాయణకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్దఎత్తున్న బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఈ వైసీపీ నిరంకుశ పాలనలో అన్ని వర్గాల ప్రజలను అణగతొక్కుతున్నారని మండిపడ్డారు. నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేయడంలో చరిత్రలో నిలిచిపోయేలా నారాయణ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. సంక్షేమ పథకాలను అందించడంలోనే కాకా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. అనుకోని రీతిలో అధికారంలోకి మోసపూరిత హామీలతో అధికారంలోకి రావడం జరిగిందన్నారు. దీంతో రాష్ట్ర ప్రజల జీవిత విధానమే మారిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మవరం గణేష్‌కుమార్, ఏ చెంగయ్య, కేసీ భాస్కర్, ఎం వెంకటరమణయ్య, కే రాజ, ఏ చంద్రశేఖర్‌హ, రత్నం, సీ వెంకటేశ్వర్లు, మునిశేఖర్, పి ప్రసాద్, సిద్ధకళాచారి, రమేష్, చంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం



**బుచ్చి జూన్ 30 ప్రభాతవార్త** లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రశంసించారు. రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్దులకు, విద్యాసామగ్రి పంపిణి చేసిన సందర్బంగా ఆయన మాట్లాడుతు కరోనా సమయంలోనే కాకుండా,పేద విద్యార్దులకు సహాయం చేయడంలో లయన్స్‌క్లబ్ ముందుందని అన్నారు. విద్యాసామాగ్రిని పంపిణి చేసినందుకు లయన్స్ క్లబ్ బృందాన్ని అభినందించారు. లయన్స్ క్లబ్ అద్యక్షులు తెల్లనాకుల వెంకటేశ్వర్లును ఉపాధ్యాయులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ఈకార్యక్రమంలో జిల్లా రిసోర్స్‌గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, ఉపాధ్యాయులు వేదవతి, నిర్మల,బ్రహ్మారెడ్డి, వేణు,లయన్స్ క్లబ్ సభ్యులు పైడారవి, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, నాగయ్య,జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

**కావలి, జూన్ 30 ప్రభాతవార్త** పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూ ఆప్ చార్జీలను వెంటనే తగ్గించాలని వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. కరెంటు చార్జీల పెంపును నిరసిస్తూ శుక్రవారం కావలి పట్టణ జాతీయ రహదారిపై వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన నినాదాల ప్రదర్శన జరిగింది. అనంతరం ఆర్డీవో కార్యాలయ డిఎవో సుబ్రమణ్యంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాలలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐయంయల్ న్యూడెమోక్రసీ నేత కరవది భాస్కర్, స్త్రీ విముక్తి సంఘటన మహిళా నేత ఎల్.శ్యామల, సిపియం నేత బి.మధుసూదన్‌రావు, సిపిఐ పట్టణ కార్యదర్శి కె.నాగరాజు, సిపిఐ వ్యవసాయ సంఘం నేత బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు జి.రవికాంత్, మహేష్, సిఐటియు నాయకులు కె.జాన్, టి.రత్నం, తదితరులు పాల్గొని మాట్లాడారు. సియం జగన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో 8 సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలు ప్రజలు కట్టలేని పరిస్థితులలో వున్నారన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ట్రూఆప్ సర్దుబాటు చార్జీల పేరుతో కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని ఈ ప్రభుత్వం మోపిందన్నారు. సియం జగన్‌రెడ్డి చెప్పేదోకటి, చేసుదొకటి అని దుయ్యబట్టారు. ట్రూ ఆప్ సర్దుబాటు చార్జీలను, ఇతర యూజర్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో తగిన సమయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరికలు చేశారు.

## బ్రాహ్మణ సాధికార సమితి సభ్యురాలిగా తడకపల్లి సుధారవీంద్ర

నెల్లూరు జూన్ 30, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి తడకపల్లి సుధారవీంద్రను తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యురాలిగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు విడుదలైయ్యాయి.

## విద్యుత్ శాఖ కార్యాలయంలో 70 వేలు విలువ చేసే కాపర్ వైరు చోరీ

**కావలి, జూన్ 30 ప్రభాతవార్త** కావలి పట్టణ విద్యుత్ శాఖ కార్యాలయంలో గుర్తు తెలియని దుండగులు షట్టర్ తాళాలు పగులగొట్టి దాదాపు 70 వేల రూపాయలు విలువ చేసే కాపర్ వైరు చోరీ చేసినట్లు కావలి విద్యుత్ శాఖ ఎస్‌పియం ఎఇ మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉలవపాడులో ఇంటింటికి వైద్యం కార్యక్రమం



**ఉలవపాడు,జూన్30,ప్రభాతవార్త** వైయస్సార్ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ఇంటింటికి వైద్యంలో భాగంగా ఉలవపాడు1 సచివాలయ పరిధిలో వరిగచేను సంఘంలో శుక్రవారం 104వాహనం ద్వారా నిర్వహించడం జరిగింది.ఈ క్యాంపు నందు షుగర్,బిపి,దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన వారిని పరీక్షించి వారిని నెలకు సరిపడా మందులు ఇవ్వడం జరిగింది.అలాగే గర్భవతులను పరీక్షించి వారికి ఆరోగ్య సూత్రాలు,రక్తహీనత కలిగినటవంటి వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు ఇవ్వడం జరిగింది.అలాగే క్యాంపు వద్దకు రాలేనటువంటి రోగులకు ఇంటి వద్దకే వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరేడు వైద్యాధికారి టి.రమ్యజ్యోతి,ఎంఎల్‌హెచ్‌పి దివ్యత సచివాలయ ఏఎన్ఎం పద్మ,అల్తాఫ్ అహ్మద్.ఆశా వర్కర్లు పాల్గొన్నారు.







## జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం



**సైదాపురం జూన్ 30 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష సర్వేద్వారా ప్రజల సమస్యలు వెంటనే పరి ష్కారంఅవు తాయని జడ్పి సిఇఒబి. చిరంజీవి తెలిపారు. మండల పరిధిలోని చాగణం రాజుపాలెం, అనంతమడుగు గ్రామాలలోని సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష సర్వే ప్రక్రియను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అదే విధంగా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు చేపట్టిన జగనన్న సురక్ష కార ్యక్రమాన్ని అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలింటరీలు, బాద్యతగా ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపట్టాలని తెలిపారు. ఆయన వెంట ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు, పిఆర్ఏఇ దయాళ్, తదితరులు పాల్గొన్నారు.

## కావలి గ్రామదేవత కలుగోళ శాంభవికి శాఖాంబరి అలంకారం



**కావలి, జూన్ 30 ప్రభాతవార్త** కావలి గ్రామదేవత శ్రీ కలుగోళ శాంభవి ఆలయంలో శాంభవి మాతకు శుక్ర వారం శాఖాంబరి అలంకారాన్ని నిర్వహించారు. పట్ట ణంలోని మ హిళలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి కలుగోళ శాంభవిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, పూజారులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## రాష్ట్ర ప్రజల క్షేమమే చంద్రన్న ధ్యేయం

**వింజమూరు, జూన్30(ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల క్షేమమే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకట రామారావ్ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రారంభించిన భవిష్యత్తు కు గ్యారంటీ బస్సు యాత్ర లో భాగంగా శుక్రవారం తిరుమలానగర్‌లోని వెంకట ేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. వింజమూరు బంగ్లాసెంటర్‌లో రాజ్యాంగనిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రావిపాడు, కాటేపల్లి, తమిదపాడు, మాధవనగర్‌ల మీదుగా బత్తినవారిపల్లికి చేరుకుంది. గ్రామ పొలి మేరల్లోనే టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎదురువచ్చి గ్రామానికి ఆహ్వానించారు. పొరమేరలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అక్కడి నుండి ప్రజలతో కలసి గ్రామానికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార ్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికోసం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో రాజ మండ్రిలో జరిగిన మహానాడులో ప్రకటించిన మినీ మానిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకెళ్ళేందుకు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నార న్నారు. ఒక్కో మినీ మానిఫెస్టో ద్వారా రానున్న రోజుల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కో కుటుంబానికి 1.20వేలకు పైగా అందుతుందనా న్నరు. మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన భవిష్యత్తుకు గ్యారంటీ ఇది బాబు గ్యారంటీ కార్యక్రమం రాష్ట్రంలో ప్రజాధరణతో ముందుకు సాగుతుంద న్నారు. మాజీజడ్పి చైర్మెన్ చెంచలబాబు యాదవ్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రజల సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం మినీ మానిఫెస్టోను ప్రకటించిందన్నారు. దీని ద్వారా ప్రజలకు జరిగే మేలును భవిష్యత్తుకు గ్యారంటీ రథయాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తారన్నారు. మం డల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, జిలా ్ల కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులుయాదవ్, మాజీ కన్వీనర్ మంచాల శ్రీనివాసులునాయుడు, నాయకులు గురజాల వాసునా యుడు, కొండపల్లి వెంకటేశ్వర్లునాయుడు, పాముల పాటి మాల్యాద్రి, తిరుపతాచారి,



ఎస్సీ ఎల్ అధ్యక్షు డు గంగపట్ల వెంగయ్య, ఐటిడిపి మండల కార్య దర్శి ఆరికొండ శ్రీనివాసులు, దిండు మహేష్, కాకి ప్రసాద్, కూనల వెంకటేశ్వర్లు, మబు ్బ బుచ్చయ్య, కాకర్ల హుసేన్‌నాయుడు, సీతారామపురం మాజీ జ డ్పీటిసి సభ్యులు కలివెల జ్యోతి, అబ్బయ్య నాయుడు, మధుసూధన్, పోలుబోయిన శ్రీకాంత్ , తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జ్ నర్శింహయాదవ్, మనం ఫౌండేషన్ చైర్మెన్ మన్నేటి వెంకటరెడ్డి, చెన్నుపాటి ప్రసాద్, చావా మహేంద్ర, మహబూబ్‌బాషా, రైతు నరేంద్ర, గంజాం రాఘవేంద్ర, కాకర్ల వెంగళరావ్, మాల్యాద్రి, కూనల మాలకొండయ్య(చెన్నయ్య), గోళ్ళ రమణయ్య, బి.వెంకటరామారావు, ఒంటేరు జయచంద్రారెడ్డి, ఏలూరు గురవయ్యనాయుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

